క్లుప్తంగా

పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

కనిగిరి రూరల్: పశు వైద్య శిబిరాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ బత్తుల బాలకృష్ణ అన్నారు. మండలంలోని భూతంవారిపల్లిలో రిలయన్స్ ఫౌండేషన్, సార్డ్స్ సంస్థల ఆధ్వర్యంలో గురువారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 120 మందికి పరీక్షలు చేసి మందులు అందజేశారు. సంస్థ ప్రతినిధులు, శివ, నితిన్‌రెడ్డి, రామయ్య, ఏలీషా, పాడి రైతులు పాల్గొన్నారు.

పండ్ల తోటల సాగుకు దరఖాస్తులు

హనుమంతునిపాడు: పండ్ల తోటల సాగుకు ఆసక్తి ఉన్న రైతులు ఈ నెల 20వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ కె.లలిత అన్నారు. స్థానిక ఉపాధి శాఖ కార్యాలయంలో గురువారం ఉపాధి సిబ్బందితో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. 5 ఎకరాల పొలం ఉన్న రైతులు తోటల సాగుకు అర్హులన్నారు. మామిడి, సపోట, నిమ్మ, దానిమ్మ, బొప్పాయి సాగు చేసుకోవచ్చన్నారు. ఎకరానికి రూ.లక్ష వంతుల ఉపాధి నిధులు ఇస్తామన్నారు. ఏపీఓ వెంకటేశ్వర్లు, టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

శివారు ప్రాంతాల్లో నీటి సమస్య పరిష్కారానికి చర్యలు

కనిగిరి రూరల్: శివారు ప్రాంతాల్లో నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. సమస్య పరిష్కారంలో భాగంగా గురువారం పట్టణంలోని శివారు ప్రాంతాల్లో పర్యటించారు. స్థానికులు తాగు, వాడుకనీటి సమస్యను, అంతర్గత రోడ్లు, మురికినీటి కాలువల సమస్యను చైర్మన్‌కు విన్నవించారు. నీటి సమస్య పరిష్కారంకు తక్షణ చర్యగా డీప్ బోర్ వెల్ ద్వార వీధుల్లో నీటి కుళాయి సౌకర్యం కల్పిస్తానని చెప్పారు. ఈ మేరకు ఏఈ కోటేశ్వరరావుకు తగు ఆదేశాలిచ్చారు.

భైరవకోనను దర్శించుకున్న కమలానంద భారతి



హోమంలో పాల్గొన్న పీఠాధిపతి కమలానంద భారతి

సీఎస్‌పురం (పామూరు): మండంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం భైరవకోనను కృష్ణా జిల్లా కేసరపల్లి శ్రీభువనేశ్వరి పీఠం పీఠాధిపతి కమలానంద భారతి గురువారం సందర్శించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయనకు ఆలయ చైర్మన్ సిద్ధు రమణారెడ్డి, ఈఓ నర్రా నారాయణరెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం కమలానంద భారతిస్వామిజీ త్రిముఖదుర్గాదేవి, నగరేశ్వరస్వామి, భైరవేశ్వరుని దర్శించి పూజలు చేశారు. సిద్ధు వెంకటరెడ్డి, మహేష్‌రెడ్డి, శివప్రసాద్, కే.వెంకటసుబ్బారావు, అర్చకులు పాల్గొన్నారు.

పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న కేంద్రం

పామూరు: కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తూ పేదప్రజల సంక్షేమాన్ని విస్మరించిందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రావు, అధ్యక్షుడు సయ్యద్‌మౌలాలి అన్నారు. వ్యవసాయ కార్మికసంఘం నియోజకవర్గ తృతీయ మహాసభలు గురువారం స్థానిక గుజ్జుల యల్లమందారెడ్డి భవన్‌లో తిరిపాలు, చెన్నమ్మల అధ్యక్షతన జరిగాయి. ఈసందర్భంగా వారు మాట్లాడూత కోనేరు రంగారావు సిఫార్సులను ప్రభుత్వం అమలుచేయాలన్నారు. కేంద్రం తన వైఖరి మార్చుకోకపోతే వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెబుతామన్నారు. ప్రభాకర్, పాలపర్తి మస్తాన్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా పెన్షన్ కానుక



వీరభద్రాపురంలో పెన్షన్‌లు పంపిణీ చేస్తున్న నేతలు



కందులూరులో పింఛన్లు పంపిణీ చేస్తున్న చింతపల్లి హరిబాబు

పామూరు: అర్హతే ప్రామాణికంగా రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ పెన్షన్ కానుక అందజేస్తోందని ఎంపీపీ గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, సింగిల్‌విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత అన్నారు. మండలంలోని వీరభద్రాపురంలో గురువారం ఎంపీడీఓ యు.శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నూతనంగా మంజూరైన వైఎస్సార్ పెన్షన్ కానుక నగదును వారు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ, కులం, మతాలకు అతీతంగా వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, డప్పు, చర్మకళాకారులకు పెన్షన్‌ను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమన్నారు. మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, కోఆప్షన్ నాయబ్‌రసూల్, గట్లా విజయభాస్కర్ రెడ్డి, జే.గోవిందయ్య, రామనబోయిన వెంకటేశ్వర్లు, పూనాటి మహానంద, చినగురవయ్య, సిద్ధయ్య, జయరావు, జె.ప్రహ్లాద, పిరికిటి వెంకట నారాయణ, దొరబాబు పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పామూరు): పెన్షన్ మంజూరు అవ్వా తాతలకు అండగా నిలుస్తోందని వైఎస్సార్ సీపీ మైనారిటీసెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్.బజాజ్‌బుజ్జి అన్నారు. మండలంలోని కోవిలంపాడు గ్రామ సచివాలయ పరిధిలో మంజూరైన నూతన పెన్షన్‌లను గురువారం లబ్ధిదారులకు అందజేశారు. పెదరాజుపాలెంలో సర్పంచ్ పందిళ్ల నాగమణి పెన్షన్‌లు పంపిణీచేశారు. షేక్.ఖాసీం, సచివాలయ సిబ్బంది సుగుణ, హరీష్, ఎస్‌కే.ఖాజావలి, బలబద్ర ప్రభాకర్, పందిళ్ల ఎల్లయ్య, దనెంకుల నాగార్జున, వలంటీర్లు పాల్గొన్నారు.



సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు, పింఛనుదారులు

టంగుటూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అర్హతే ప్రామాణికంగా పింఛన్లు మంజూరు చేస్తోందని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు పేర్కొన్నారు. మండలంలోని కందులూరు సచివాలయంలో నూతనంగా మంజూరైన 59 మందికి పింఛన్లను గురువారం సర్పంచ్ పసుమర్తి ఈశ్వరమ్మ చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి ఈశ్వరమ్మ, చింతపల్లి హరిబాబు ఆధ్వర్యంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి లబ్ధిదారులు క్షీరాభిషేకం చేశారు. హరిబాబు మాట్లాడుతూ.. దివ్యాంగులు, వితంతువులు, వృద్ధులు, డప్పు కళాకారులకు కుల, మత, పార్టీలకు అతీతంగా పింఛన్లు అందిస్తున్నట్లు తెలిపారు. అదే టీడీపీ హయాంలో అయితే జన్మభూమి కమిటీల పెత్తనంతో పేద వారికి అన్యాయం చేశారన్నారు. ఇప్పుడు వలంటీర్ల ద్వారా సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే చాలు, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా తమ ఇంటి వద్దకే అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఉప్పలపాటి రామరాజు, ఉప్పలపాటి సత్యనారాయణరాజు, మన్నం వెంకయ్య, రామిశెట్టి దాసయ్య, పసుమర్తి ఆనందు, పంచాయతీ కార్యదర్శి సోమసుందరం, డీఏ చంద్రమౌళి, వీఆర్వో కృష్ణకిశోర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పీసీపల్లి: మరో 30 ఏళ్లు జగనే సీఎంగా ఉండాలని జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం తెలిపారు. మండల పరిధిలోని పెదయిర్లపాడులో సచివాయలం పరిధిలో నూతన పింఛన్లను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్ లక్ష్మీ దేవి, ఎంపీపీ అత్యాల జపన్య, ఓకే రెడ్డి, సచివాలయాల కన్వీనర్ శీలం సుదర్శనం, సింగిల్ విండో చైర్మన్ పోలు జయరామిరెడ్డి, ఎంపీటీసీ మైలా రమణమ్మ, నాయకులు చెన్నారెడ్డి, ఓంకారం రెడ్డి, అలవల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత విద్యతో ఉజ్వల భవిష్యత్



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ, సీపీ రామిరెడ్డి

పామూరు: ఉన్నత విద్యతో ఉజ్వల భవిష్యత్ పొందవచ్చని ఎంపీపీ గంగసాని లక్ష్మి అన్నారు. స్థానిక అనిల్‌గార్డెన్స్‌లో గురువారం ఒమేగా జూనియర్ కళాశాల ఇంటర్ విద్యార్థుల ఫ్రెషర్స్‌డే వేడుకలు వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు, విద్యాసంస్థల కరస్పాండెంట్ కల్లూరి రామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ, పార్టీ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటి సాధనకోసం కృషిచేయాలన్నారు. 20 ఏళ్ల విద్యార్థి జీవితంలో కష్టపడితే భావిజీవితం సుఖమయంగా ఉంటుందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమ్మఒడి, విద్యాదీవెన, వసతి దీవెన పథకాలతో విద్యకు ప్రోత్సహాన్నిచ్చారన్నారు. ఈసందర్భంగా వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. విద్యాసంస్థల కార్యదర్శి బండి బాస్కరరావు, డైరెక్టర్‌లు బైరెడ్డి జయరామిరెడ్డి, బైరెడ్డి వెంగళరెడ్డి, వైఎస్సార్‌సీపీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, మందిరెడ్డి రామసుబ్బారెడ్డి, పీఎస్ వి.బ్రహ్మానందరెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మూర్తి మహాలక్ష్మయ్య, కళాశాల ప్రిన్సిపాల్ తిరుమలశెట్టి వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం బండి లక్ష్మి, నీరుకట్టు నాయబ్‌రసూల్, మునగల రామసుబ్బారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెంచుల కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి కృషి

- వరికూటి అశోక్‌బాబు



చెంచుల కాలనీలో పర్యటిస్తున్న వరికూటి అశోక్‌బాబు

సింగరాయకొండ: చెంచుల కాలనీవాసుల కష్టాలను తీర్చడానికి తన వంతు కృషి చేస్తానని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు భరోసా ఇచ్చారు. మండల కేంద్రంలోని కనుమళ్ల రోడ్డులో ఉన్న చెంచుల కాలనీలో గురువారం ఉదయం వరికూటి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను వరికూటి దృష్టికి తెచ్చారు. కాలనీలో రెండు బోర్లు చెడిపోయాయని చెప్పగా వెంటనే డీప్ బోరు ఏర్పాటు చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ కిషోర్‌కు వరికూటి సూచించారు. కాలనీలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడంతోపాటు సీసీ రోడ్లు వేయిస్తానని హామీ ఇచ్చారు. కాలనీ వాసులు ఇళ్ల స్థలాల సమస్యను వివరించగా దూరంలో ఇచ్చినవి తొలగించి, దగ్గరలోని లేఔట్‌లో మంజూరు చేయాలని తహసీల్దార్ ఉషకు సూచించారు. ఓటు హక్కు లేనివారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కాలనీవాసుల సమస్యలు తెలుసుకునేందుకు వచ్చి భరోసా ఇచ్చిన వరికూటికి స్థానికుల ధన్యవాదాలు తెలిపారు. వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్ రెడ్డి, పఠాన్ దియాజ్, పిట్టా బ్రహ్మయ్య, గాలి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిని సందర్శించాలి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి రూరల్: రాష్ట్రంలో ప్రతి ఇంటిని, ప్రతి కుటుంబాన్ని ప్రతి వ్యక్తిని ఆరోగ్యపరంగా సురక్షితంగా ఉంచే కార్యక్రమమే జగనన్న ఆరోగ్య సురక్ష అని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక అర్బన్ హెల్త్ కేంద్రంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించారు. శుక్రవారం నుంచి ప్రతి ఇంట్లో ఆరోగ్య సమస్యపై సర్వే నిర్వహిస్తామన్నారు. వలంటీర్లు, గృహ సారథులు, ప్రజా ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఐదు దశల్లో జరిగే ఈ కార్యక్రమంలో 7 రకాల పరీక్షలు ఉచితంగా చేస్తామన్నారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సేవలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత వైద్యశాఖ, వలంటీర్లు, గృహ సారధులు, ప్రజా ప్రతినిధులపై ఉందన్నారు. డాక్టర్ పియార్షనంద, సూపర్ వైజర్ రజీయాబీ, ఏఎన్ఎం లక్ష్మీ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మండంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు తెలిపారు. తొలి రోజు వలంటీర్లు ఆరోగ్య సురక్షపై వారి పరిధిలోని గృహాలకు తిరిగి వివరిస్తారన్నారు. ఈ నెల 30 నుంచి మండలంలో వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు.

కాలభైరవ ఆలయంలో ప్రత్యేక పూజలు

జరుగుమల్లి: మండలంలోని కె.బిట్రగుంట గ్రామంలోని కాలభైరవ ఆలయంలో అమవాస్య సందర్భంగా స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. స్వామి వారికి అభిషేకాల అనంతరం అర్చకుడు ఆంజనేయులు అర్చనలు చేశారు. జమ్మి శ్రీనివాసరావు, వెంకట సువర్ణ దంపతులు అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు.

వస్తువుల నాణ్యతపై అవగాహన అవసరం

సింగరాయకొండ: వస్తువుల నాణ్యతపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని అప్పుడే కల్తీ వస్తువులకు దూరంగా ఉంటారని హెచ్‌ఎం డీవీఎస్ ప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని పాకల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఐఎస్ఐ వస్తువులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ వారిచే నిర్వహించిన కార్యక్రమంలో ప్రత్యేక శిక్షణ పొందిన విజయానంద్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. బీఐఎస్ స్టాండర్స్‌పై వ్యాసరచన పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు శ్యాంప్రసాద్, మనోహర్‌రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి మెరుగైన వైద్య సేవలు

హనుమంతునిపాడు: ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా అమలు చేస్తున్న ఇంటింటికి ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో ప్రతి ఇంటికి వైద్యసేవలు అందిస్తున్నారని డాక్టర్ సందీప్ అన్నారు. పెద్దగొల్లపల్లి సచివాలయ పరిధిలో గురువారం తూర్పుపల్లి, పడమడపల్లి, మెయిన్ గ్రామం పెద్దగొల్లపల్లిలో 104 వైద్య శిబిరం నిర్వహించారు. ఎంఎల్ హెచ్‌పీలు,ఏఎన్ఎంలు,ఆశాలు, ఆరోగ్య సిబ్బంది, 104 వాహన సిబ్బంది ఉన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

జరుగుమల్లి: అంగనువాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని కామేపల్లి సెక్టార్ సూపర్‌వైజర్ విజయ్‌రూత్ సూచించారు. మండలంలోని ఎడ్లూరపాడు గ్రామం అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లలోని ఆహార పదార్థాలను ప్రదర్శించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహారాన్ని తయారు చేసుకోవడంపై అవగాహన కల్పించారు. గర్భిణులు రోజూ తాజా పండ్లు, ఆకు కూరలు, గుడ్లు తీసుకోవాలని ఉపాధ్యాయుడు సుల్తాన్ మోహిద్దీన్ సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఏఎన్ఎం సువర్చల తెలిపారు.

ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

హనుమంతునిపాడు: పక్కా ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ కె.లలిత ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ ఇంజినీర్ అసిస్టెంట్లు, వీఆర్‌ఓలు, కార్యదర్శులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలానికి 531 ఇళ్లు మంజూరు కాగా 259 మంది పనులు ప్రారంభించగా 85 ఇళ్లు పూర్తయ్యాయన్నారు. మిగిలిన లబ్ధిదారులు పనులు ప్రారంభించాలన్నారు. ఏఓ క్రిష్టారావు, హౌసింగ్ ఏఈ కొండయ్య, ఇంజినీర్ అసిస్టెంట్లు, కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు

విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని కలిగి ఉండాలి



వెలిగండ్లలో ఆటల పోటీలను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ తిరుపతిరెడ్డి



కబడ్డీ విన్నర్ హోం టీమ్‌తో సి.నాగులవరం హెచ్‌ఎం, ఉపాధ్యాయులు



కొండపిలో అథ్లెటిక్స్‌లో పాల్గొన్న విద్యార్థులు

వెలిగండ్ల: విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని కలిగి ఉండాలని జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఆటల పోటీలకు ముఖ్య అతిథులుగా హాజరైన జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీ మాజీ జడ్పీటీసీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి పోటీలను ప్రారంభించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, షటిల్, త్రోబాల్, బాల్ బాడ్మింటన్ ,అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. జేసీఎస్ కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం, వైఎస్సార్ సీపీ మండల నాయకులు వై నాగూర్‌యాదవ్, టి దేవసహాయం, యెలికె నారాయణ, యెలికె రమణయ్య, పార్టీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ కాకర్ల వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం బి.రాఘవచారి, ఫిజికల్ డైరెక్టర్ వి.రామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని సి.నాగులవరం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా కబడ్డీ బాలికలు అండర్–14, అండర్–17 విభాగంలో, బాలురు అండర్ 14 విభాగంలో నాగులవరం విద్యార్థులు సత్తాచాటారు. అదేవిధంగా 100 మీటర్ల పరుగుపందెంలో నాగులవరంకు చెందిన రిజ్వానా, లాంగ్‌జంప్‌లో విజయలక్ష్మిలు సత్తాచాటారు. హెచ్‌ఎం మందా కుమారి, ఉపాధ్యాయులు అభినందించారు. అస్తి వీరాంజనేయులు, జవంగుళ వెంకట్రావు, పీఈటీ నాయబ్‌రసూల్, రియాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా మండల స్థాయి క్రీడా పోటీలు

కొండపి(సింగరాయకొండ): కొండపి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్–14, 17 విభాగాల్లో జరిగే పోటీల్లో విద్యార్థిని విద్యార్థులకు రన్నింగ్, షాట్‌పుట్‌తో పాటు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు సుమారు 80 మంది పాల్గొన్నట్లు వ్యాయామ ఉపాధ్యాయులు ఎ.రవికిరణ్ తెలిపారు. పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేశామని పేర్కొన్నారు.

సింగరాయకొండ: క్రీడలతో విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీయవచ్చని ఎంఈఓ–2 ఆవుల శ్రీనివాసులు అన్నారు. స్థానిక మూలగుంటపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్–14, 17 మండల స్థాయి పోటీలను ఆయన ప్రారంభించారు. అథ్లెటిక్స్, షటిల్ బ్యాడ్మింటన్, యోగా, బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. పోటీల్లో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు హరేరామ్, వ్యాయామ ఉపాధ్యాయుడు కె.మాల్యాద్రి, సయ్యద్ జంషీర్ అబ్దుల్ పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో కామేపల్లి విద్యార్థుల ప్రతిభ

జరుగుమల్లి: మండలంలోని కామేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్కూల్ గేమ్స్‌లో 23 పతకాలు సాధించారని హెచ్‌ఎం ఎల్. అనూరాధ తెలిపారు. మండల కేంద్రమైన జరుగుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిరికూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 13, 14వ తేదీల్లో నిర్వహించిన పోటీల్లో అండర్ 14 బాలుర విభాగంలో బంగారు పతకాలు సాధించిన వారిలో షాట్‌పుట్‌లో పి.అభిలాష్, 200 మీటర్ల పరుగు పందెంలో కె.వీర్రాజు, 100 మీటర్ల పరుగు పందెంలో ఎం.ఈశ్వర్ చరణ్, 400 మీటర్ల పరుగు పందెంలో కె.వీర్రాజు, అండర్–17 బాలుర విభాగంలో లాంగ్ జంప్‌లో పి.ప్రభుకుమార్, 200 మీటర్ల పరుగు పందెంలో బి.అర్జున్ గోల్డ్ మెడల్స్ సాధించారు. రజత పతకాలు 6, కాంస్య పతకాలు 11 వివిధ విభాగాల్లో బాలబాలికలు సాధించారు. పతకాలు సాధించిన బాలబాలికలను ఎంఈఓ బత్తుల నాగేంద్రవదన్, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

పీసీపల్లి: స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో మూడు రోజుల నుంచి జరుగుతున్న క్రీడలు గురువారంతో ముగిశాయి. చివరి రోజు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. విజేతలైన క్రీడాకారులను నియోజకవర్గ పోటీలలో పాల్గొంటారు. చివరి రోజు రన్నింగ్, షాట్ పుట్, హైజంప్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కె. శ్రీనివాసులు, ఎంఈఓ ఆర్ శ్రీనివాసులరెడ్డి, కో ఆర్డినేటర్ ప్రసాద్ పాల్గొన్నారు.



జరుగుమల్లిలో పతకాలు సాధించిన విద్యార్థులతో పాఠశాల ఉపాధ్యాయులు



సింగరాయకొండలో పోటీలను ప్రారంభిస్తున్న ఎంఈఓ-2 శ్రీనివాసులు

చింతలపాలెంలో ట్యాంకర్లతో నీటి సరఫరా

కనిగిరి రూరల్: పట్టణంలోని చింతలపాలెంలో తక్షణ నీటి సమస్య పరిష్కారానికి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసినట్లు కమిషనర్ డీవీఎస్ నారాయణరావు తెలిపారు. సాంకేతిక కారణంతో గురువారం ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు కొంత జాప్యం జరిగిందన్నారు. ప్రజల విన్నపం మేరకు అత్యవసరమైన చోట గురువారం రాత్రి ట్యాంకర్ ద్వార నీటి సరఫరా చేసినట్లు కమిషనర్ చెప్పారు. శుక్రవారం వార్డుల్లోని అన్ని వీధుల్లో సంవృద్ధిగా నీటి సరఫరా చేస్తామని వెల్లడించారు. గ్రామంలోని బోర్ వెల్‌కు మోటార్ బిగించి, పైప్‌లైన్ ద్వార నీటి సమస్య ఉన్న ప్రధాన వీధుల్లో కుళాయిలు ఏర్పాటు చేసి నీటిని అందచేస్తామని పేర్కొన్నారు.

విశ్వకర్మ జయంతిని పండుగగా గుర్తించడం హర్షణీయం

- సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈదుమూడి రవిప్రసాద్

మర్రిపూడి: ప్రతి ఏడాది సెప్టెంబర్ 17వ తేదీన విశ్వకర్మ జయంతి మహోత్సవాన్ని రాష్ట్ర పండుగగా నిర్ణయించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమని విశ్వబ్రహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు, జిల్లా యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఈదుమూడి రవిప్రసాద్, ఈ.ప్రసాద్ గురువారం హర్షం వ్యక్తం చేశారు. విశ్వబ్రహ్మణుల చిరకాల ఆకాంక్షను నెరవేర్చిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విశ్వబ్రహ్మణుల సంఘ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.